batukammanews.com
TEL/2019/78873

# బతుకమ్మ

తాజా వార్తల సద్దిమూట

26 మార్చి 2026
గురువారం



## పోక్సో కేసులో నేరస్తునికి 20 ఏళ్ళ కఠిన కారాగార శిక్ష

నిజాంసాగర్ పోలీసుల కృషితో నేరస్తుడికి శిక్ష

పోలీసులను అభినందించిన ఎస్పీ రాజేష్ చంద్ర

02




02

# పెట్రోల్ సెగ

రేపటి భయం . . .
నేటి ఆందోళనకు కారణం

బంకుల్లో నో స్టాక్ బోర్డుతో వాహనదారుల్లో ఆందోళన

బంకుల్లో భారీగా వాహనదారుల క్యూ

కొరత లేదంటున్న ప్రభుత్వం

హైదరాబాద్, బతుకమ్మ :పెట్రోల్ బంకులు మూతపడతాయన్న చిన్నపాటి వదంతులు ప్రజల్లో ఆందోళన పెంచాయి. కేంద్రం మొదలుకుని రాష్ట్ర ప్రభుత్వం స్వయంగా పెట్రోల్, డీజిల్ కొరత లేదని ప్రకటించినప్పటికీ వాహనదారులు బంక్ లకు క్యూ కట్టడంతో రద్దీ పెరిగింది. ఇటీవల ట్రంప్ ఐదు రోజుల యుద్ధ విరమణ ప్రకటనతో ఇంధన కొరత తీరుతుందని అందరూ భావించారు. అంతే గాకుండా హార్మోజ్ జలసంధి నుంచి ఇండియాకు ఎల్ పీజీ, సీఎన్ జీ, క్రూడాయిల్ రాక కూడా ప్రారంభమైన ఎక్కడ కూడా కొరత లేదని ప్రకటన చేస్తున్నా ప్రజల్లో మాత్రం పెట్రోల్ కొరత భయం పట్టుకుంది. అర్ధరాత్రి వేళ కూడా పెట్రోల్ బంకుల వద్ద కిలోమీటర్ల మేర బారులు తీరిన వాహనదారులు, అదుపు తప్పిన ట్రాఫిక్, వినియోగదారుల ఆందోళనతో బంక్ ల వద్దకు ప్రజలు పరుగులు తీస్తున్నారు. ఇటీవల కాలంలో పెట్రోల్ బంక్ ల్లో నో పెట్రోల్ అనే బోర్డులు ప్రత్యక్షం అవుతుండడం వాహనదారుల్లో ఆందోళనకు కారణమైంది. ఒకప్పుడు పెట్రోల్ బంక్ ల్లో గిరాకీ లేదని ఖాళీగా ఉన్న బంక్ లు ఉండగా ప్రస్తుతం చాలా చోట్ల బంక్ లు ఇంధనం లేక నోస్టాక్ బోర్డులను తగిలిస్తున్నాయి.





## బతుకమ్మ ఎఫెక్ట్

మార్కెట్ యార్డును సందర్శించిన పోలీసు కమిషనర్

మార్కెట్లో క్రయవిక్రయదారులతో మాటముచ్చట

రైతుల ఉత్పత్తుల రక్షణకు 24 గంటల నిఘా అవసరం

02

కాంగ్రెస్ పార్టీకి జీవన్ రెడ్డి

## టాటా బైబై



జగిత్యాల, బతుకమ్మ : ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన సీనియర్ నేత, మాజీ మంత్రి తాటిపత్రి జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు.

02

రిజర్వేషన్లలో రిజర్వేషన్ ఉంటేనే

## సామాజిక న్యాయం జరుగుతుంది

- అన్ని వర్గాలకు మేలు చేసినప్పుడే అసలైన సామాజిక న్యాయం.
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



02




02

జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత లేదు పోలీస్ కమీషనర్ వెల్లడి

సోషల్ మీడియాలో వచ్చే

## వదంతులను నమ్మవద్దు

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ :సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మకూడదని, నిర్ధారించని సమాచారాన్ని షేర్ చేయడం ద్వారా గందరగోళం సృష్టించవద్దని నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య విజ్ఞప్తి చేశారు. జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత లేదని సీపీ స్పష్టం చేశారు.